శ్రీమద్రామాయణం

(4 వ పేజీ తరువాయి)

మార్గమును అర్థమగును. దీనికిమంత్ర ద్రష్ట తేర్పరచిన కాలము ఉదయము ప్రహ్మ ముహూర్తమనగా తొలికూడి గూసిన మొదలు సూర్యోదయములోపు సమసాయంత్రము సూర్యాస్తమయము నుండి సప్తత దర్శనము లోపునను రెండు పర్యాయములు (రెండు అర గంటలు సాధన)

సాధన యనగా క్లేశాపహ పరిస్థితి కాదు. కంఠ పర్యంతము వీట ముసిగి (వీలగుచో) ప్రాణాయామము ద్వారా హృదయకుహరములను. ఉచ్ఛ్వాస, నిశ్వాసముల క్రమపరచుకొనుటద్వారా శరీరములకు. సూర్యకిరణ ప్రసార శక్తిని, వాయుగ్రహణ శక్తిని పెంపొందించుకొనిని, స్వతపరచుకొనుటయే

ఈ సాధన వలన ఇహలోకమున మనకు గల్గు ప్రయోజనము అయుర్వర్ధియను కొంటిమి గదా. అదిఎల్లు చేకూరునను వివరముల వితర్కించుట కిట స్థలాభావము ప్రతిబంధకమై నది. అనుభవైక వేద్యమవినతలాను.

మంత్రము జపింపవలసిన అవసరము గలదా లేదాయను ప్రశ్నకు మాత్రమే తర్క పరిమితము. గావించుకొందము. ప్రాణాయామాభ్యాసములేని కోట్ల జనమున ప్రయోజనమునూన్యమనిమంత్రజులు పేర్కొందురు. క్రమముగ నొకేవియమిత సంఖ్యలోనైనను "జపము" అనగా మంత్రోచ్చారణ జేయుట అవసరమే యగును. అట్లా మంత్రాక్షరములను మనసున భావించుట వలన (అక్షరోచ్చారణక్రియలన) చిత్తచాంచల్యముడిగిఏకాగ్రతయుదురుట యను ప్రత్యక్ష మోదేశ్యము నెరవేరును. ఏకాగ్రత (యోగపరిభాషలో సమాధి - నిశ్చలత) వలన పరిశుద్ధ రక్తము శరీరాంగములకు సమానముగా నందుటయును ద్వితీయోద్దేశ్యము నెరవేరును. ఈపుడుగ వ్యాప్తి వలన అవయవదార్ఢ్యము హెచ్చును. దృఢత్వము హెచ్చిన అవయవ శిథిలత అపవృద్ధి పొందును. ఈమూడు లక్ష్యములును నెరవేరినను జీర్ణ ధర్మము గల శరీరము కాల పరిపాకము వలన నశింపవలసియున్నది. మృత్యుంజయుడెట్లు సాధ్యమగునన్న ప్రధాన ప్రశ్న మిగిలియేయున్నది. సమాధానముగా వలయునినచో "గాయత్రి మంత్రోపయోగము నింకను విశదముగా వర్ణింపవలయును.

మంత్రపవరి నుద్దేశించ జపించుచున్నారము? అగ్ని, వాయు, జల శకుల సుద్దేశించి. ఏ ద్వారమున జపింతురు? సూర్య ద్వారమున. ఏ మార్గమున? ప్రాణాయామ మార్గం సాధన ఏ రీతిలో జేయుచున్నాము? శరీరాంగముల నియామకము అనగా క్రమ సాధనము వలన హృదయ కుహరముల విస్తృతి పరచుకొను రీతిలో ఈ ప్రధానాంశములను గురించుకొని విస్తృత పరిధిలో నాలోచించినచో నా ప్రశ్నకు సమాధానము లభించుట కింకొక్క ప్రధానాంశ వివరణము గావించుటయుకము.

అవద్యతీయా పరణము పక్షక వికాసన పద్ధతి లేక కుండలినీ శక్త్యుద్బోధన పద్ధతి. ఈ కుండలిని వికాసన క్రమమును మరొక వ్యాసమున తర్క గావింతము.

నేను కలాన్ని !

—"శ్యామలశ్రీ"

నేను కలాన్ని!
కవి శ్రేష్ఠుల బలాన్ని!
మాడుతున్న కాలాన్ని,
పడిపించెడి శూలాన్ని!

కవి యెదలో బుట్టిన
కమ్మనైన భావాలకు
రూపు రేఖలను దిద్ది
నిలిపే ప్రాణాల్యాన్ని!

నన్నయాదు లెందరికో
మన్ననలను జరిపించి
కబ్బపు నందల నెన్నో
నందించిన హాలాన్ని!

సాంఘిక దుర్నడతలనూ
సమూలంగ దెలిపి వేసి
సంస్కరణల పాడినట్టి
శ్రావ్యమైన గళాన్ని!

దురాశాపీడితులకు
దేశద్రోహులైన వారి
కఠిన చిత్తముల లోన
కలిగే సంచలనాన్ని

విధివినోదం

—గొట్టిపర్తి యాదగిరిరావు

త్తలున్న సందుమండి పోస్టుమాన్ కవర్ నడేవి వెళ్ళాడు. వారావత్రికలో సీరియల్ నడుపుతున్న నేను విసుగ్గా పత్రికను పదిలేసి కవర్ నందుకొన్నాను. అందులో శుభలేక వుంది. ఎవరి పెళ్ళయ్యుంటుందబ్బా అని అనుకొంటూ విప్పేదవసాగాను. రామం పెళ్ళి శుభలేఖ అది. పెళ్ళికూతురు పేరు చూసేసరికి ఆశ్చర్యం వేసింది. అందమైన మేనమామకూతురు లలితను ప్రేమించిన రామం ఎవరో కమలను చేసుకుంటున్నాడని తెలిసేసరికి నా హృదయాన్నెవరో పండినట్టైంది.

అవి నేను బి.ఏ. చదివేరోజులు రామం, నేను ఒకేఊరివాళ్ళం కాకపోయినా బి ఏ లో ఒకేగ్రూప్‌వాళ్ళం అవడం మూలాన ఒకేరూంలో కలసి వుంటేవాళ్ళం. మా యిద్దరి మధ్యా ఎలాంటి దాపరికాలు లేవు. అలాంటి గాఢస్నేహం మాది. తను వాళ్ళ మేనమామ కూతురు లలితను ప్రేమిస్తున్నట్లు, అవిడనుతప్ప వేరె ఎవరినీ పెళ్ళాడను వాయా! అని నాతో పదే పదే చెప్పేవాడు.

ఒకసారి సెలవుల్లో రామం బంధువులయిన వాళ్ళ ఊరు వెళ్ళాను. వాళ్ళఊరు చేరాలంటే బస్ దిగాక మూడుమైళ్ళ పాదయాత్ర చేయవలసి వుంటుంది. ఆ కబురూ, ఈ కబురూ హుషారుగా పద్యపు పోలాలగుండా ప్రయాణించి వాళ్ళ ఊళ్ళోకి ప్రవేశించాము.

రామంవాళ్ళ మేనమామకూడా అదే ఊళ్ళో వుంటాడు. మరునాడు రామం వాళ్ళ మేనమామ యింటికివెళ్ళాం ఇల్లు విశాలంగా చాలా అందంగా వుంది ఇంటిముందు రకరకాల పూలమొక్కలున్నాయి. మొక్కలకు నీళ్ళు పోస్తోంది ఒక అమ్మాయి. రామం అమె తన మేనమరదలు లలిత అని చెప్పాడు. చాలా అందమైన దా అమ్మాయి. ఒకసారి చూసినవారికెవరికైనా మరోసారి చూడాలనిపిస్తుంది. గేటుతెరచి లోపలికి ప్రవేశించాం. గేటు తప్పుడయ్యేసరికి మా వేపు కు చూసిందామె వెంటనే లేడిలా పంగున ఇంట్లోకి పారిపోయింది.

కొంతసేపటి తర్వాత రామంవాళ్ళ మామగారు బయటకు వచ్చి, మాతో మాట్లాడాడు. కాసేపయ్యాక కాఫీతో ప్రత్యేక్షమైంది లలిత. రామం నన్ను పరిచయం చేశాడు. అందమైన, అణకువ కలిగిన ఆ అమ్మాయిని రామం జీవిత భాగస్వామిగా పొందబోతున్నందుకు ఆనందం కలిగింది. సాయంత్రం అయ్యేసరికి వారిబద్ధ పెంపు తీసుకొని బయటకు నడిచాం.

ఎంత వద్దనం ఎవ్వరుకు అని అడిగాను రామాన్ని. ఇప్పుడప్పుడే పెట్టదలచుకోలేదురా! బి. ఎ. గట్టెక్కాక ఆ సంగతి అన్నాడు రామం. ఆ తర్వాత మాకాలేజీ కబుర్లుమాట్లాడుతూ ఇల్లు చేరాం.

సెకండ్ ఇయర్ ఎగ్జిక్యూటివ్ రాసి ఎవరి ఇళ్ళకు వాళ్ళం వెళ్ళాం. ఆ తరువాత పరీక్షల్లో యిద్దరం పాసయ్యాం. నేనెన్ని వుత్తరాలు వ్రాసినా రామం నుండి జవాబు రాలేదు దాదాపు ఆరునెలలు తరువాత వచ్చింది శుభలేఖ. ఎలాగైనా పెళ్ళికి వెళ్ళాలనితీర్మానించుకొన్నా.

బస్ దిగి నడక ప్రారంభించా ఊరిలోకి ప్రవేశించే సమయంలో ఎమండోయ్! అన్న పిలుపు వినిపించింది ఓ రెండువందల గజాల దూరంలో ఒక యువతి పెద్ద మర్రిచెట్టు క్రింద నిలబడి తననే పిలుస్తోంది, అటువేపు నడకసాగించాను. ఎండలో నడిచి వస్తానేమో చెట్టుక్రిందకు వెళ్ళేసరికి ఎంతో హాయనిపించింది. అవిడవేపు పరీక్షగా చూశాను. అవిడ ఎవరోకాదు లలిత! సాక్షాత్తు రామం మేనమరదలు అవిడను చూసేసరికి నాలో ఎన్నో అనుమానాలు మొలకెత్తాయి.

ఇంతలో అవిడే అడిగింది బావ పెళ్ళికేనా వెళ్ళేది అని.

ఎంత పరుషంగా ప్రశ్నిస్తోందీమె. తనను ప్రేమించినవాడు వేరొకరిని చేపడుతున్నాడని తెలిసికూడా కించిత్ అసహ్యం లేకుండా మాటాడుతోంది. వాలోని పుత్కుకతనుఅవుపోలేక మీరు రామాన్ని ఎందుకు వివాహం చేసుకోవడం లేదు అని అడిగాను.

నాకు టి. బి. వుందండి - అందుకే బావను పెళ్ళి చేసుకోవడంలేదు. ఎలాగైనా బావ సుఖంగా బతకాలని నా ఆశ ఏదో చెబుతోంది. ఇక నాతలకెక్కడం లేదు. ఇంత అందమైన అమ్మాయి టి. బి. వుందా! ఆ భగవంతునిపై అప్పుడు చెప్పలేని కోపం వచ్చింది.

బస్ టి. బి. ఈకాలంలో అంత పెద్ద వ్యాధికాదుగా అని నేనంటుండగానే ఆవిడ వివరించుకోకుండా బావ సౌఖ్యమే నాలక్ష్యం అంటూ సాగిపోయింది.

నాకెటూ పాలు పోలేదు. రామాన్నడిగి అన్ని వివరాలు తెలుసుకోవడ్డుగా అని పెళ్ళివాళ్ళ యింటివేపు నడక సాగిందాను. ఇంటివిందాపద్దని తోరణాలు కట్టారు ఇల్లంతా బంధువులతో నిండిపోయింది. నేనొచ్చానని రామాని కెవరో వార్త అందించారు. వెంటనే రామంవచ్చి నన్ను కౌగలించుకున్నంత పనిచేశాడు.

అప్పుడే అడుగోదని నా మనసు పీకుతోన్నా. పుండులేక అసలు విష యాన్ని అడిగేశాను రామాన్ని. ఈ రోజుల్లో టి. బి. అంత భయంకరమైంది కాదుగా - అలాంటపుడు నీవు లలిత నెందుకు పెళ్ళిచేసుకోవడంలేదు అని.

నీకివిషయాలన్ని ఎలా తెలిశాయి అన్నాడు ఆశ్చర్యంతో.

నేను జరిగిందంతా చెప్పగా, రామం ఆశ్చర్యపోయి, వాస్తా! నీవు నిజంగా లలితను చూశావా! లేదువాస్తా.... లేదు లలిత ఆత్మహత్య చేసుకొని నెల రోజులైంది అన్నాడు.

ఈ మాటలన్ని నాకు మళ్ళీ నోట మాట రాలేదు.

నీవు చూశావే అదే, అమ్మలిచెట్టుక్రింద ఉరిపోసుకొండి. లలితకు టి.బి. అని తెలిసిన మానాన్నగారు మాపెళ్ళికి ఒప్పుకోలేదు నేనెంతచెప్పినా వినలేదు ఈ విషయం తెలిసిన లలిత ఉరిపోసుకుందిదాస్తా! ఉరిపోసుకొంది అంటూ నా మీదకు ఒరిగిపోయాడు.

మా చుట్టూ గుమిగూడిన పెళ్ళివారిని చూసి, అన్నదానిపరిస్థితిని అర్థం చేసుకొనేసరికి నాబుర్ర గిర్రున తిరిగిపోయింది.

బలం ఆరోగ్యం పొందండి



DR. KIRAN

ఆధునిక శాస్త్రీయ విద్యుత్ పరికరముల సహాయముతో ఉచిత నిదానము చేయుదుము. ప్రఖ్యాతి గాంచినగుప రోగిముల స్పెషలిస్టు డా॥ కిరన్ GOVT. REGD.) బలహీనతకు, శాస్త్రీయమైన చికిత్సా చేయుదురు. పెండ్లిముందు లేక తరువాత ఒకసారి సంప్రదించండి. ముఖ్యమైన వ్యాధి నివారణ చేయుటకు 12 గంటల వ్యవధి అవసరము. సమయము ఉదయం 8నుండి1. సాయంత్రము 4 నుండి 9-30.

కిరన్ డిస్పెన్సరి

కింగ్స్‌వేరోడ్, నుబలివాసి ముందు శ్రీకృష్ణా కాఫీవర్క్సుపైన, సికింద్రాబాద్

(Khan & Sons)

విడారాని జంట కో-ఆప్టెక్స్ దీపావళి

దీపావళి పండగసంబరానికి
ప్రతినామం కో-ఆప్టెక్స్.
ఈ దీపావళికి, కో-ఆప్టెక్స్ యావత్కుటుంబానికి సర్వసమృద్ధిగ సన్నద్ధమై వచ్చింది!
కో-ఆప్టెక్స్ సంచిన్న ఆ వివిధ వస్త్రశ్రేణి అద్భుతమైనది.
చీరెలు: కాంచీపురం, ఆరణి, కుంభకోణంలనుంచి వచ్చిన ఖరీదైనవి; వార్లైయార్ కోయంబత్తూరు సేలం, మధురలనుంచి వచ్చిన చేనేత నూలు చీరెలు; సుంగడి అట్టకాలు మరియు చిన్నలఫ్టీ చీరెలు, ధోవతులు, తుండు గుడ్డలు, లుంగీలు. పరదా గుడ్డలు, పర్దాంగులు. మస్లిన్ గుడ్డలు.
మీరూ మరియు కో-ఆప్టెక్స్, మీ కుటుంబం మరియు సేతాకోకచిలక సాంప్రదాయ మరియు ప్రజాదరణ పొందిన ధరలు (కో-ఆప్టెక్స్‌సంచి) ఆధునికత మరియు ఉత్కృష్టత. కో-ఆప్టెక్స్ మరియు దీపావళి విడరాని జంట ఇవి.

దీపావళికి ప్రత్యేక తగ్గింపు;
నూలుబట్టకి 10%
పట్టుబట్టకి 15%

సెప్టెంబరు 22 నుంచి
అక్టోబరు 23 వరకు

షోరూంలు ఆదివారాలు, సెలవు దినాలలో తెరచి యుంటాయి.

కో-ఆప్టెక్స్ ఎంపోరియం, గోదావరి, స్టేషన్ రోడ్, సికింద్రాబాద్.

ఈవారం గ్రహఫలం

26-9-76 నుండి 2-10-76 వరకు

ప్రొఫెసర్ మూర్తి, ఎం. ఎ., డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ 1-9-1113/20 దయానందనగర్, విద్యానగర్, హైదరాబాద్-44.

గ్రహస్థితి

కేతువు మేషంలో,
గురుడు వృషభంలో,
శని, కర్కాటకంలో,
బుధ, రవులు, 28 వరకు కుజుడు కన్యలో,
శుక్ర రాహువులు 28 నుండి కుజుడు, తులలో
చంద్రుడు తుల, వృశ్చికం, ధనస్సు, మకరాలలో

మేషం

(అశ్వని. భరణి. కృత్తిక 1 ఏప్రిల్ 15 మే 14 మధ్య పుట్టిన వారికి)

మీరివారంలో ఏముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్న వాటిని మంగళ బుధవారాలలో ముగించివేయు ప్రయత్నించడం మంచిది మిగతాదినాలుమీకంగా అనుకూలం కాకపోవచ్చు. మీకార్యక్రమాలకు ఉన్నత స్థాయిలో మీ మిత్రుల సహాయం లభిస్తూనే ఉంటుంది కాని కొంత డాబ్బుమాత్రం తప్పనిసరి కావచ్చు. మీ ఆర్థిక పరిస్థితి సర్వసాధారణంగా షుకుసంతృప్తి నీయగలదిగానే ఉంటుంది. ఉద్యోగాలలో అభివృద్ధికై మీరు చేసున్న ప్రయత్నాలు ఏ కొంతయినా అనుకూల ఫలాలనీయగల్గుతాయి ఆరోగ్యం విషయంలో శ్రద్ధ అవసరం.

వృషభం

(కృత్తిక 2.4.4. రోహిణి మృగశిర 1.2 మే 15 జూన్ 14మధ్య పుట్టినవారికి)

ఈ వారం పరిస్థితులు గడిచిన వారం కంటె మెరుగుగానే ఉంటాయని చెప్పవచ్చు మీ వృత్తి వ్యాపారాలలో ఎదురౌతున్న అవరోధాలను తొలగించుకొని మీరు ముందుకు సాగగల్గుతారు. రాజకీయ నాయకులు ప్రత్యర్థివర్గాలపై విజయాన్ని సాధించడానికి కష్టించి పనిచేయవలసియుంటుంది. ఉద్యోగాలలో ఉన్నవారు తమ నేర్పరితనంతో పై అధికారుల మెప్పును పొందగల్గుతారు. మీకు రావలసిన డబ్బు కొంత రాలవ్యంగానైనా తప్పక అందుతుంది. సాధ్యమైనంత వరకూ ఎవ్వరితోనూ తగాదా పడకుండా నేర్పరితనంతో తప్పించుకొని తిరగడం అవసరం.

మిథునం

(మృగశిర 3.4 ఆర్ద్ర పునర్వసు 1.2.3 జూన్ 15 జూలై 14 మధ్యపుట్టినవారికి)

మీ ఆర్థిక పరిస్థితి మీకివారంలో సంతృప్తినీయగలదిగానే వుంటుంది గురు శుక్రవారాలలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది. కాని ఖర్చులు చాలా హెచ్చుగా వుండడంవల్ల మీరు ఆశించినంత హెచ్చు మొత్తాన్ని నిలువ చేసుకొనే నిలువుండకపోవచ్చు ఉద్యోగ పరిస్థితులు క్రమంగా పెరుగుగల్గుతాయి ఉద్యోగులుగా ఉన్నవారికి తాత్కాలికంగానైనా ఏదో ఉద్యోగంలో చేరే అవకాశం ఏర్పడుతుంది. ఈ మాసమంతా శ్రమ హెచ్చుగానే ఉండడంవల్ల ఆరోగ్యంలో కొంతలోపం కలిగే సూచనలున్నాయి. ఈ విషయంలో శ్రద్ధ అవసరం.

కర్కాటకం

(పునర్వసు 4 పుష్యమి. ఆశ్లేష జూలై 15 ఆగస్టు 14మధ్యపుట్టిన వారికి)

త్వరలోనే విజయవంతం కాగలవని ఆశించిన పనులు వాయిదాపడే సూచనలున్నాయి. మీరు తలపెట్టుకున్న ముఖ్యమైన పనులు శుక్ర శనివారాలలో మీకు విజయాన్ని చేకూర్చగల వీలున్నది. మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలలో ఉన్నతాధికారులు మీరు తొడ్డుడుతూనే ఉన్నా ఎవో అవరోధాలు ఎదురౌతూ ముందుకు కుంటు పడుతూ ఉంటాయి మీ ఆర్థిక పరిస్థితి సర్వసాధారణంగా ఉంటుంది. ఉద్యోగాలలో అభివృద్ధికై మీరు చేసున్న ప్రయత్నాలు ఏదో కారణాన వాయిదా పడే సూచనలున్నాయి. ఈ వారమంతా శ్రమ హెచ్చుగానే ఉంటుంది, ఆరోగ్యం విషయంలో శ్రద్ధ అవసరం.

సింహం

(మఘ, పుబ్బ ఉత్తర 1 ఆగస్టు 15 సెప్టెంబరు 14 మధ్య పుట్టిన వారికి)

అది సోమవారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని మాత్రం విజయవంతంకాగల వీలున్నది. అడుగడుగునా ఏవో అవరోధాలు ఏర్పడుతున్న సరైన సమయంలో ఉన్నతస్థాయిల మిత్రుల సహాయంవల్ల మీరు కార్యక్రమాలలో విజయాన్ని సాధించగల్గుతారు. మీ ఆర్థిక పరిస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది. అయితే ఖర్చులు చాలా హెచ్చుగా ఉండడంవల్ల మీరు మిగుల్చుకొనే అవకాశం ఉండదు రాజకీయనాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనగల్గుతారు. సాహిత్య కళారంగాలు ఈ వారంలో మిమ్మల్ని విశేషంగా ఆకర్షిస్తాయి.

కన్య

(ఉత్తర 2, 3, 4. హస్త చిత్త 1,2 సెప్టెంబరు 15 అక్టోబరు 14 మధ్య పుట్టిన వారికి)

శ్రమ అధికంగా ఉంటుందికాని మీరు ఆశించిన ఫలితాలను సాధించుకొనే వీలు కూడా ఉంటుంది. అయితే మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు లక్ష్యంలోనూ మీరు ప్రత్యేకం ఎవ్వరి సహాయాన్ని ఆశించకుండా స్వశక్తితో విజయాన్ని సాధించే ప్రయత్నాలే చేయాల్సి ఉంటుంది. మీ ఆర్థిక పరిస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది. లేని ఖర్చులు అధికంగా ఉండడమేకాక రావలసిన డబ్బుకూడా సకాలంలో అందక పోవడంచేత కొంత ఇబ్బంది తప్పనిసరి అవుతుంది. ఉద్యోగాలలో ఉన్నవారు మాత్రం తమ మాటల నేర్పరితనంతో పై అధికారుల మెప్పును పొందగల్గుతారు.

తులల

(చిత్త 3.4, స్వాతి విశాఖ 1.2.3, అక్టోబరు 15 నవంబరు14మధ్య పుట్టినవారికి)

ఈ వారం గత వారంకంటే ఏకొంతయినా అభివృద్ధికరంగానే ఉంటుందని ఆశించవచ్చు మీకు నిర్ణీతమార్గాలలో అందే అవకాశాలు లేకపోయినా గందరగోళం తలంపుగానే ఈ వారమంతా ఏదోరీతిగా ఆదాయం లభిస్తూనే ఉంటుంది. ఈ పరిస్థితివల్ల మీలో దైవంపట్ల నమ్మకమూ భక్తి వృద్ధిచెందుతాయి. ఉద్యోగాలలో ఉన్నవారు పై అధికారులవల్ల మాటలు కొండ మెలకువలో వ్యవహరిస్తూ కష్టించి పనిచేయవలసి యుంటుంది. ఈ వారమంతా శ్రమఅధికంగా ఉండడంవల్ల ఆరోగ్యంలో కొంతలోపం ఏర్పడే సూచనలున్నాయి. ఈ విషయంలో తగుముందు జాగ్రత్తలు తీసుకొనడమే మంచిది.

వృశ్చికం

(విశాఖ 4. అనూరాధ. జ్యేష్ఠ నవంబర్ 11 డిసెంబరు 14మధ్య పుట్టిన వారి)

మీరివారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలలో చాలా భాగం బుధ గురువారాలలో విజయవంతం కాగల్గుతాయి. ఎంతటి జటిల సమస్యలనైనా మీరివారంలో సులభంగా పరిష్కరించి వేయగల్గుతారు మీ మిత్రులకుకూడా మీరివారంలో ఎంతగానో తోడ్పడి గల్గుతారు. ఉద్యోగాలలో అభివృద్ధికై మీరు చేసున్న ప్రయత్నాలు విజయవంతం అవుతాయి. రాజకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనగల్గుతారు. మీ ఆర్థిక పరిస్థితి ఈవారంలో మీకెంతో సంతృప్తినీయగల్గుతుంది. ఖర్చులు హెచ్చుగా ఉన్నా ఆదాయం అంతకుమించే ఉంటుందని చెప్పవచ్చు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1, డిసెంబరు 15 జనవరి 13 మధ్య పుట్టినవారికి)

ఈవారమంతా మీచేతికి ఎదోరీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది. ఖర్చులు హెచ్చుగాతన్నా మీవిలువలు తప్పక వృద్ధి చెందుతాయి. ప్రయాణాలు కొంత శ్రమ కలిగిందినా సత్ఫలితాలనేఇవ్వగల్గుతాయి. ఈవారంలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలా భాగం విజయవంతం కాగల్గుతాయనే చెప్పవచ్చు. ఉద్యోగాలలో ఉన్నవారు పైఅధికారులమెప్పును పొందగల్గుతారు. ఇంతకాలమూ నిరుద్యోగులుగాఉన్నవారు ఎదో వృత్తిలోనో, ఉద్యోగములోనో నిలదొక్కుకోగల్గుతారు. శుక్ర శనివారాలలో ఖర్చులందే వీలున్నది.

మకరం

(ఉత్తరాషాఢ 2.3.4 శ్రవణం.ధనిష్ఠ1.2 జనవరి14ఫిబ్రవరి14మధ్య పుట్టినవారికి)

మీ ఆర్థికపరిస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తినీయగలదిగానే ఉంటుంది. బుధ గురువారాలలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది. కాని ఖర్చులు చాలా హెచ్చుగా వుండడంవల్ల మీరు ఆశించినంత హెచ్చు మొత్తాన్ని నిలువ చేసుకొనే నిలువుండకపోవచ్చు ఉద్యోగ పరిస్థితులు క్రమంగా పెరుగుగల్గుతాయి ఉద్యోగులుగా ఉన్నవారికి తాత్కాలికంగానైనా ఏదో ఉద్యోగంలో చేరే అవకాశం ఏర్పడుతుంది. ఈ మాసమంతా శ్రమ హెచ్చుగానే ఉండడంవల్ల ఆరోగ్యంలో కొంతలోపం కలిగే సూచనలున్నాయి. ఈ విషయంలో శ్రద్ధ అవసరం.

కుంభం

(ధనిష్ఠ 3.4 శతభిషం, పూర్వాభాద్ర 1.2 ఫిబ్రవరి15 మార్చి 14మధ్యపుట్టినవారికి)

మీ ఆర్థిక పరిస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తినీయగలదిగానేఉంటుంది. అయితే ఖర్చులు చాలా హెచ్చుగా ఉండడంవల్ల మీరి వారంలో ఆశించినంత హెచ్చు మొత్తాన్ని నిలువచేసుకొనే వీలు లేకపోవచ్చు ఉద్యోగాలలో ఉన్నవారు పై అధికారులవల్ల మాటలాడకుండా జాగ్రత్త పడవలసి యుంటుంది. ప్రయాణాలు చేసేప్పుడు జేబు దొంగలపట్ల అప్రమత్తంగా ఉండడం అవసరం.

మీనం

(పూర్వాభాద్ర4 ఉత్తరాభాద్ర రేవతిమార్చి 15-ఏప్రిల్ 14 మధ్యపుట్టిన వారికి)

మీరివారంలో ఏముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్న వాటిని శుక్రశనివారాలలో నిర్వహించే ప్రయత్నంచేయడంమంచిది మిగతా దినాలుమీకంగా అనుకూలించక పోవచ్చు మీ ఆర్థిక పరిస్థితి కూడా ఈ వారంలో అంతంత మాత్రంగానేవుంటుంది ఈ వారంలోనూ మీరు శ్రమించి పనిచేయవలసి యుండటంవల్ల మీ ఆరోగ్యంలో లోపం ఏర్పడే సూచనలున్నాయి. ఉద్యోగాలలో ఉన్నవారు పై అధికారులవల్ల మాటలాడకుండా జాగ్రత్త పడవలసి యుంటుంది. ప్రయాణాలు చేసేప్పుడు జేబు దొంగలపట్ల అప్రమత్తంగా ఉండడం అవసరం.